
# రంగుల కలలు




నండూరి పార్థసారథి



జనవరి 2:


రాత్రి ప్రధాని నెహ్రూగారు కల్లోకొచ్చారు. మోటారుసైకిలు మీద పార్లమెంటు భవనానికి పోతున్నాట్ట. మంచి పోజులో తొక్కాడు సైకిలు. దార్లో ఆయనకి కృశ్చేవ్ కనిపిస్తే వెనక కూచోబెట్టుకున్నాట్ట. అలా వాళ్ళిద్దరూ కొంతదూరం పోయాక చూస్తే, కృశ్చేవ్ గారు రాజేంద్రప్రసాదుగారుగా మారిపోయారు. ఇంకాసేపయాక చూస్తే, అసలు ఆ మోటారు సైకిలుమీద పోతున్నది నెహ్రూ కాదు, రాజేన్‌బాబూ కాదు. నేనూ, వరలక్ష్మీ. అలా మేము పార్లమెంటు భవనం పక్కనుంచి మలుపు తిరిగేసరికి బెజవాడ కనకదుర్గ గుడి వచ్చింది. ఇక్కడ పూజచేస్తూ కూచుంటే సినిమా దాటిపోతుందని [illegible]లో



పోనిచ్చాను మోటారు సైకిలు. దుర్గగుడకి, హుస్సేన్ సాగర్ టాంక్ బండ్‌కీ ఫర్లాంగు కూడా లేదు: టాంక్ బండ్ దాటి లిబర్టీ టాకీసు వచ్చేసరికి అది తాజ్ మహల్ హోటలుగా మారిపోయింది. వెళ్ళి ఐదు రూపాయలు తిన్నాం.. ఏమిటో కలలకి అర్థం వుండదు కదా :

జనవరి 14 :


రాత్రి ఎదురింటివాళ్ళింట్లో పెళ్ళి జరిగింది. రాత్రి పన్నెండుదాకా సినిమా రికార్డులు దంచారు.



తల పగిలిపోయింది వినలేక. ఇంకో పక్క కింద వాటాలో ఇంటాయన చంటిపిల్లాడి ఏడుపు. వీటి తరవాత పెళ్ళి బాండు. అబ్బబ్బ! ఇంత సౌండ్ స్లీప్ నా జన్మలో ఎప్పుడూ పోలేదు. ఎప్పుడో తెల్లవారుఝామున నాలుగ్గంటలకి నిద్రపట్టింది. కల కూడా వచ్చింది. అసలు ఇందాకణ్ణించీ జరిగింది నా పెళ్ళేట. పెళ్ళికూతురు ఎవరోమరి! మంగళసూత్రం కట్టబోతుంటే ఎవరో తుమ్మారు. ఉలిక్కిపడి లేచాను. భాస్కర్రావే తుమ్మింది. పెళ్ళిసీను కల్లోకి రావడం అశుభం అన్నాడు అతను. అతన్నోట్నుంచి వచ్చేవన్నీ అపశకునాలే.

**జనవరి 19 :**

నాన్నగారు లంగోటీ బిగించి కాచిగూడా ప్రకృతి ఆశ్రమంలో బస్కీలు, దండీలు తీస్తున్నట్టు కలవచ్చింది. నేనూ అక్కడే వున్నాను. 'జై వీర హనుమాన్,' 'లంబోదరాయనమః' అని నినాదాలు చేస్తున్నాను. నేను కూడా లంగోటీ బిగించాను. కండలు బాగా వున్నాయి. ఛాతీ తేలిగ్గా నలభై అంగుళాలుంటుంది. ఒక గడ్డం ఆయన వచ్చి మంత్రం ఉపదేశించాడు. ఆ మంత్రం ఉచ్చరించి గట్టిగా వూపిరి పీల్చేసరికి ఛాతీ పెరిగిపోయింది. మనిషిని బాగా పొడుగైపోయాను. 'హనుమాన్ పాతాళ విజయం' సినిమాలో హనుమంతుడిలాగా పెరిగిపోయాను. తరవాత మళ్ళీ నేను కనిపించలేదు.




హనుమంతులవారే కనిపించారు. బహుశ నేనే ఆయనగా మారిపోయి వుంటాను. చేతిలో గద వుంది. ఆకాశంలో ఎగిరిపోతున్నాను. తోక కూడా వుంది. కింద హైదరాబాదంతా బొమ్మరిల్లులా వుంది.

'ఆంజనేయులువారిమీద నీకు గల మూఢ భక్తికి నిదర్శనం' అన్నాడు భాస్కర్రావు. 'భక్తి కాదు, ఏం కాదు. సినిమాలో హనుమంతుడికున్నంత పర్సనాల్టీ రావాలనీ, ఆకాశంలో ఎగిరే శక్తి వుండాలనీ నీ కోరిక' అన్నాడు సారథి.

**జనవరి 23 :**

వరలక్ష్మిని ముందు కూచోపెట్టుకుని పత్తర్ గట్టీలో చార్‌మినార్‌దగ్గిర సైకిలు తొక్కుతున్నట్టూ, మంచి పోజులో సిగరెట్ తాగుతున్నట్టూ రాత్రి కలొచ్చింది. తర్వాత ఎగ్జిబిషన్‌లో పీచుమిఠాయి తిన్నట్టు కలొచ్చింది. ఈ సంగతి భాస్కర్రావుకి చెబితే అతను 'నీ కొచ్చేవన్నీ దిక్కుమాలిన కలలేనోయ్!' అన్నాడు. తనకి ప్రేయసితో మబ్బుల్లో విహరిస్తున్నట్టూ, హంసలు ఆడుతున్నట్టూ, జలతరంగిణి వాయిస్తున్నట్టూ కల్లొస్తాయిట. అన్నీ కోతలు: ఎంత భావకవి అయితేమాత్రం మరీ అటువంటి కలలొస్తాయా బడాయిగానీ! అయినా, నా కలలు సిగ్గుచేటు అయినవేంకాదు. ఆ మాటకొస్తే అసలు భాస్కర్రావు కలలే అసంభవమైనవి. నేను వరలక్ష్మితో చార్మినార్‌దగ్గర సైకిలు షికార్లు కొట్టడం అసాధ్యంకాదు. కాని అతను తన జన్మలో మబ్బుల్లో విహరించలేదు. పైగా అతనిది గార్దభస్వరం.





అతను జలతరంగిణి వాయించడం ఏమిటి? (సప్రెస్డ్ డిజైర్ కాబోలు). ఆ కల సారథికి వచ్చినా కాస్త అందం చందం. సారథికి ఒకరోజు ఎవరితోనో కత్తి యుద్ధం చేస్తున్నట్టు కలొచ్చిందిట. ఎవరితోనూ చెప్పొద్దని రహస్యంగా చెప్పాడు. ఇది సప్రెస్డ్ డిజైరే (అణచివేయబడిన వాంఛ!). ఎందుకంటే అతను సన్నగా, పీక్కులా వుంటాడు గెడవాసంలా.

జనవరి 30:


రాత్రి వినాయకుడు కల్లోకొచ్చి వీపు గోకాడు. ఎలికలేదు. భయమేసి గావుకేక పెట్టాను. 'భయపడకు వత్సా!' అన్నాడు. 'గొప్ప సైంటిస్టు వౌతావుగాక!' అని తొండంతో దీవించాడు. కడుపు



చెక్కలయ్యేట్టు నవ్వొచ్చింది ఆయన్ని చూస్తే. ఆయన మొహం అట్టలో వేసినట్టుంది. జై విఘ్నేశ్వర, జై లంబోదర! తెల్లారింతర్వాత సారథి అడిగాడు. 'రాత్రి గావుకేక పెట్టావు. తరవాత నవ్వావు. ఏం సంగతి?' అని. 'కలవరించాడు దరిద్రుడు' అని చెప్పాడు భాస్కర్రావు.

ఫిబ్రవరి 5:

రాత్రి మృత్యుదేవత రూపంలో వచ్చింది రాబందో, లేకపోతే గద్దలమో సరిగా తెలీలేదు. అది నా తలపైన రెండు గజాల ఎత్తున వుండి రెక్కలాడిస్తోంది. రెక్కలాడించడంవల్ల గాలి




వేసింది. అది గాలి కాదట. చీ టిటి! భయంతో ఒళ్ళు బిగుసుకుపోయింది. చీకటిలోంచి ఆ గాలివల్ల కరెంటు షాక్ కొట్టినట్టుగా అనిపించింది. ఒంటికి కరెంటు ఎక్కించినట్టు విసుసుకుతోంది. ఎలాగో బలం తెచ్చుకుని అక్కణ్ణుంచి పరిగెత్తడం ప్రారంభించాను. మృత్యువు వెంటనే తరుముకువస్తోంది. మా వూరి శివాలయం గోడ మీదుగా పరిగెత్తాను. ఎంత పరిగెత్తినా గోడ పూర్తి కావడం లేదు. ఎంత స్పీడుగా పరిగెత్తినా మృత్యువుకు, నాకూ దూరం రెండు గజాలే వుంటుంది. కాస్తాగి చూస్తే అసలు కింద గోడలేదు. మరిందాకట్నించీ ఎలా పరిగెత్తుతున్నానో తెలీలేదు. వెనుక చూస్తే మృత్యువు పాముగా మారిపోయింది. ముందు చూస్తే హుస్సేన్ సాగర్. దాంట్లో ఈదుతూ పోయాను. పాము కూడా ఈదుస్తూ వస్తోంది. తరవాత నీళ్ళు అయిపోయి నేల వచ్చింది. గబుక్కున జ్ఞాపకం వచ్చి మెలికలు మెలికలుగా, వంకరటింకర్లుగా పరిగెత్తడం ప్రారంభించాను. కాళ్ళు అడ్డంపడి చతికిలబడ్డాను. మళ్ళీ లేచి పరిగెత్తేసరికి కాలుజారిఒక్కసారిగా దభేలుమని మైలు లోతుగల చీకటి అగాధంలోకి పడిపోయాను. భయపేసి గావుకేకపెట్టాను. సారథి భుజం తట్టి లేపాడు. అయిదు నిమిషాలవరకు వణుకు తగ్గలేదు. నా కేక విని భాస్కర్రావు కూడా లేచాడు. కల వచ్చిందని చెప్పాను. ఇహ ప్రారంభించాడు భావనార్థాలూ, లెక్చర్లూ. 'నే చెబితే విన్నావూ, చాపలుంపలకూర రాత్రిళ్ళు తినకూడదయ్యా అంటే? ఉపకనిచి కూడా చూసుకోకుండా అదే పనిగా లగాయించేస్తే ఏమవుతుంది మరి? అరక్క అష్టమైన పీడకలలా వస్తాయి' అన్నాడు. 'నీలో అణగియున్న మరణ భయమే ఈ స్వప్నముగా ఆకృతించినది' అన్నాడు సారథి.

ఫిబ్రవరి : 13

పాటపాడుతూ బంజర్లను సాగుచేస్తున్నట్టు కలొచ్చింది. (ఆ పాట శ్రీశ్రీగారు రాసి వుంటారు. ఆ వూపు అలాగే వుంది) నాట్లు వేసే సీను. తలపాగా చుట్టాను. పంచకట్టాను. యమ ఫోజులో వున్నాను. ఇంకా బోల్డంతమంది అమ్మాయిలూ, అబ్బాయిలూ కూడా వున్నారు. అంతా కలిసి సహకార సేద్యం చేస్తున్నాము. నా మొహంలో కొద్దిగా హీరో నాగేశ్వరరావు పోలికలు కనిపించాయి. తరవాత కర్రయుద్ధం జరిగింది. ఎందుకో తెలీలేదు. నేను అమోఘంగా సాము చేశాను.

నాగేశ్వరరావు వ్యవసాయం చేస్తుండగా చూశాను ఈ మధ్య ఏదో సినిమాలో. ఈ కలని సారథి ఎనలైజు చేసి చెప్పాడు. 'నీ ఇంట్రస్టు సహకార



సేద్యంమీదాకాదు, బంజర్లమీదాకాదు. పంచకట్టుకుని తలపాగా చుట్టుకుంటే నాగేశ్వర్రావంత అందంగా వుండాలనీ, సినిమాలోలాగా ఎవరైనా అమ్మాయి నిన్ను ప్రేమించాలనీ నీ కోరిక. అది అసంభవం కనుక కలలో నెరవేరింది' అని చెప్పాడు. బైటికైతే ఖండించి పారేశానుగానీ, నిజమే సుమా అనిపించింది. ఏ అమ్మాయిగానీ నన్ను ప్రేమించడం అసంభవమని సారథి తేల్చెయ్యడం మాత్రం ఇన్సల్టింగా వుంది.

ఫిబ్రవరి : 19

ఎగ్జిబిషన్‌లో ఒకచోట అర్ధణా దొరికింది. కొంతదూరం పోయాక ఇంకోచోట అణా దొరికింది. తమాషాగా వుందే అని వెతకటం మొదలెట్టా. వెతుకుతున్నకొద్దీ బోళ్ళన్ని అర్ధణాలూ, అణాలూ, బేడలు దొరకటం మొదలెట్టాయి. అక్కడికి వచ్చే



వాళ్ళంతా వాటిని పారేసుకుంటారుట. అది మామూలేట. అసలు వాళ్ళకి అది లెక్క వుండదుట. డబ్బులతో జేబులునిండిపోయాయి. ఇంకా బోళ్ళన్ని మిగిలిపోయాయి. ఎలాగాని విచారం వేసింది. తరవాత మావూళ్ళో వేపచెట్టు దగ్గర గొయ్యితీసి ఆ డబుల్ని పాతిపెట్టాను. తర్వాత కల ఇంకా చాలావుంది. కానీ జ్ఞాపకంలేదు.

భాస్కర్రావు వ్యాఖ్యానం: నువ్వు పైకి అమాయకుడిలా కనిపిస్తావు కాని, చాలా దేవాంతకుడివి. నీలో పైకి కనిపించకుండా అణిగి మణిగి వున్న ప్రజల ధనవాంఛే ఈ కలగా అవతరించింది. నీ నిజస్వరూపం ఇప్పుడు బైటపడింది.' అహ్హ హ్హా అని విలన్‌లా నవ్వాడు భాస్కర్రావు. తరవాత పయోముఖ విషకుంభం, తేనె పూసిన కత్తి లాంటి ఇంకేవేవో చాలా అన్నాడు. 'భాస్కర్రావు ఫ్రాడ్ క్రాక్!' అన్నాడు సారథి. నేను ఈ విషయంలో సారథితో ఏకీభవిస్తాను.



ఫిబ్రవరి : 27

'పక్కింటి అమ్మాయి' లో సుబ్బారాయుడు రాత్రి కల్లోకొచ్చాడు. మేమిద్దరం భుజాలమీద చేతులు వేసుకుని మా వూళ్ళో కాలవగట్టుమీదికి షికారెళ్ళాము. ఇద్దరం కాలవలో ఈతకొట్టాం. తరవాత తాటి తోపులోకెళ్ళి ముంజకాయలు కొట్టుకు తిన్నాం. అసలు మేమిద్దరం చాలా రోజుల్నుంచీ స్నేహితులమేట. అతను సిగరెట్టు మాంచి ఫోజులో తాగుతాడు. బొమ్మల బుష్‌కోటు ఎర్రటిది వేసు

కున్నాడు. నే కూడా అలాంటివి కుట్టించు కోవాలను కున్నాను. అతను కర్నాటక సంగీతం నేర్చు కున్నాట్ట. నన్ను కూడా నేర్చుకోమన్నాడు. అమ్మా యిలకి సంగీతం అంటే భలే ఇష్టంట. తరవాత నేను పట్టిగ్గా డ్రెస్స్ రోడ్డుమీద చేతులొదిలిపెట్టి సైకిల్తొక్కుతున్నట్టు కలొచ్చింది. పక్కింటి అరవ మ్మాయి (కోతి) కనిపించింది. ఎన్. సి. సి. డ్రస్సులో కొద్దిగా ఆంజనేయులువారి పోలిక లున్నాయి.

సుబ్బారాయుడు కల్లోకొచ్చిన సంగతి సారథికి. భాస్కర్రావుకి చెప్పలేదు. అసలే సుబ్బారాయుణ్ణి ఏడిపించేస్తున్నారు అందరూ. ఇది చెప్తే ఇహ బ్రతకనిస్తారా !

మార్చి : 6

నిర్వచనోత్తర రామాయణంలోని సీతా పరిత్యాగం సీను కలలోకి వచ్చింది. నిర్జనారణ్య మధ్యంబున ఆ సీతామహాతల్లి కడు దీనయైదిక్కులు పిక్కటిల్ల విలపించుచున్నది. 'అన్నా లక్ష్మణా, మీ యన్న రఘురామునికిది పాడియా!' యనుచు



న్నది. నేను అశ్రు నిరుద్ధారుణ లోచనుడనైతిని. సమీపముందున్న గంగానదీ ఘట్టంబున వాల్మీకి సంధ్య వార్చుకొనుచున్నారు. అంతవరకే వచ్చింది కల. సీతామ్మవారు లక్ష్మణా! నేడేలనో నా దక్షిణ నేత్ర మదరుచున్నది. అక్కటా, ఏమి వాల్మీకిగారి మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి. ఆ అరణ్యం మా వూళ్ళో సీతారామయ్యగారింటి వెనకాతల వున్న డొంక-వాల్మీకి సంధ్య వార్చినరేవు ఆ డొంకలో పాటిమట్టికోసం సీతారామయ్యగారు తవ్వించిన పెద్ద గొయ్యి. వానలకి దాన్నిండా నీళ్ళు నిండి చెరువులా వుండేది. చిన్నప్పుడు మేం అక్కడ ఆడుకునేవాళ్ళం. ఇహనించీ నా కలలని ఎవరికీ చెప్పదల్చుకోలేదు. పట్టి ఫూల్స్. సానుభూతితో అర్థం చేసుకోకుండా వూరికే నవ్వేస్తారు. నిన్న పొద్దున్నే తెలుగు మేష్టారు సీతా పరిత్యాగం పాఠం చెప్పారు. ఈ కల రావడానికి కారణం అదే అయుంటుంది.

మార్చి : 14

రాత్రి కృశ్చేవూ. కెన్నెడీమల్ల యుద్ధానికి తయారవుతున్న కలొచ్చింది. ఇద్దరూ లంగోటీలు కట్టుకున్నారు. కెన్నెడీ పర్సనాల్టీ చాలా బావుంది కాని చురుకుదనం తక్కువ. కృశ్చేవ్ నవ్వుతూ కెన్నెడీ పైన జోకులు వేస్తున్నాడు నాతో. కెన్నెడీ మాత్రం



ఎలాగైనాసరే కృశ్చేవ్‌ని ఓడించాలని దండీలు, బస్కీలు తీయడం ప్రారంభించాడు. ఇనప గదలు తిప్పాడు. పరిగెత్తాడు. చివరికి కుస్తీ ప్రారంభం కాకుండానే అలిసిపోయి రొప్పడం మొదలెట్టాడు. కృశ్చేవ్ విరగబడి నవ్వుతున్నాడు. మరి తరవాత వాళ్ళు కుస్తీపట్టారో లేదో తెలీదు.

నేనీమధ్య నా కలల్ని చెప్పటంలేదని భాస్కర్రావు దొంగచాటుగా నేన్లేనప్పుడు నా పెట్టెతీసి చదివాడు. నేనింటికి వచ్చేసరికి అతనూ, సారథీ పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వుతున్నారు. నాకు ఒళ్లు మండిపోయింది. నేను సౌండ్ స్లీప్ అనేది తప్పు అర్థంలో రాశానట. అదీ వాళ్ళ నవ్వుకు కారణం. సౌండ్ అనగా శబ్దము, స్లీప్ అనగా నిద్ర. సౌండ్ స్లీప్ అనగా శబ్దముతో కూడినటువంటి నిద్ర. నవ్వడానికేముంది ? చాలా సింపుల్‌కదా. అది కాదుట, సౌండ్‌స్లీప్ అంటే గాఢనిద్రట. పూర్తిగా విరుద్ధమైన అర్థం. నిజమేనేమోగానీ, ఆంగ్లభాష ఎంత చచ్చుభాషో ఇవాళ నాకు తెలిసింది. అందుకే కాబోలు విశ్వనాథగారికి ఇంగ్లీషు అంటే అంత మంట.



మార్చి 19 :

రాత్రి చార్మినార్ చిట్టచివరంతస్తులో ఎవరితోనో కత్తియుద్ధం చేసినట్టు కలొచ్చింది. రాజనాలతోనో, లేకపోతే భైరాకుడితోనో, హోరా హోరీగా యుద్ధం చేశాను. ఇంత యుద్ధం ఎప్పుడు నేర్చుకున్నానా అని నాకే ఆశ్చర్యం వేసింది. చాలాసార్లు నాకు కత్తిపోట్లు తగిలాయి. కానీ ఎందుకో మరి-మంటపుట్టలా. అలా కొంతసేపు యుద్ధం చేశాక ఆపైగోపురంమీంచి జగదేక వీరుడిలా దభేలుమని కిందికి దూకాను. కింద నిర్జనారణ్యంలో గుర్రం నిలబడి వుంది. దానిమీదకి దూకాను. భైరాకుడు కూడా అలాగే దూకాడు. తరవాత నావెంటపడ్డాడు. అమోఘంగా గుర్రపుస్వారీ చేశాను. ఆ గుర్రం తెల్లటిది, మధ్యలో నల్లమచ్చ వుంది. అది మాయాలోకం సినిమాలో శరాబందిరాజు (హీరో) ఎక్కిన గుర్రం.

మార్చి : 28

బియ్యే తప్పినట్టు కలొచ్చింది. గుండె ఆగిపోయినంత పనైంది. జీవితంమీద విరక్తి పుట్టింది. ఈ ప్రపంచంలో బతకడం దండగనిపించింది. సన్యాసం పుచ్చుకోవాలనుకున్నాను. పక్కింటి కోతి పాసయింది. ఆ అమ్మాయి, వాళ్ళ చెల్లాలు, వాళ్ళ నాన్నగారు, వాళ్ళ బావ (గెడవాసంగాడు) కలసి మేడమీద బాల్కనీలో కూచుని పేపరు చూస్తున్నారు. కోతి నన్ను చూసి పకపకా నవ్వుతూ, వాళ్ళ నాన్న గారితోనూ, బావగాడితోనూ ఏదో చెబుతోంది అరవంలో, 'రౌడీ వెధవ, తిక్క కుదిరింది' అని చెప్పి వుంటుంది. నేను తప్పిన సంగతి వాళ్ళ తమ్ముడు లడ్డూగాడు చెప్పివుంటాడు. నాకు తల కొట్టేసి నట్టయింది. ఏడుపు ఆగలేదు. 'అడ్డగాడిదలా తిరిగితే సరి' అన్నారు నాన్నగారు. 'హిమకిరణ్' పేరుతో కథలు రాయడం అనుకున్నావా బియ్యే అంటే ?' అన్నాడు భాస్కర్రావు. ఎక్కెక్కి ఏడవటం మొదలెట్టాను. ఇంతలో సారథి నిద్ర లేపాడు. తెల్లారిపోయింది. కన్నీళ్ళతో చెంపలు తడిసిపోయాయి. "కలలో ఏడ్వటం దౌర్భాగ్యుడి లక్షణం" అన్నాడు భాస్కర్రావు. "తెల్లారు ఝామున వచ్చిన కల నిజమవుతుంది. నువ్వు తప్పటం ఖాయం." అన్నాడు అతను మాట్లాడేవన్నీ అశుభప్మాటలే "మొన్న వరల్డ్ హిస్టరీ పేపరు కొంచెం పాడు చేశావుకదూ : అందుకే అలా కల వచ్చింది" అన్నాడు సారథి.

మార్చి 31 :

ఇంటాయన కూతురు రాణిని ప్రేమిస్తున్నప్పటి సంఘటనలు కలలోకొచ్చాయి. 'స్టెప్ నంబర్ వన్' అంటూ కొబ్బరికాయకొట్టి అమ్మాయి తమ్ముళ్ళకిస్తున్నామట. (అప్పట్లో నేను అపర్ణావారకుడిని), తరవాత ఆ పిల్లలకి బెచ్చా, రబ్బర్లూ, తగరాలూ, వేరుసెనక్కాయలూ ఇచ్చానుట! దాని తరవాత రాణి పెళ్ళిసీను. నాన్నగారు బలవంతంగా లాక్కెళ్ళి నాచేతకూడా అక్షింతలు వేయించారు. పిల్లలంతా నా చుట్టూమూగి 'తగరాలివ్వవ్?' అని అడుగుతున్నారుట! ఆ తరువాత ఇహ ఏడుపాగ లేదు.

అదంతా ఒక విషాదగాథ. ఘరతు నన్నా మరపురాని మధురబాధ, తీరని వ్యథ. చిత్రవధ. ('అన్ కాన్షస్‌గా' అనగా అపస్మారక దశలో అప్పుడప్పుడూ ఇలా కవిత్వం జనిస్తూ వుంటుంది.)



షరా : కొన్ని విషాదకర సంఘటనలను స్మృతిపథమునుండి తొలగించుటకు మనము ప్రయత్నింతుము. కాని అది మనసు అడుగుల అన్ కాన్షస్ అరయందు నిక్షిప్తమైయుండి, కలలందు అనగా సబ్ కాన్షస్ దశయందు వెలికి వచ్చుచుండును. ఇంటాయన కూతురు పెళ్ళి సంఘటనను మరచిపోవుటకు ప్రయత్నించగా అది పైపైముగా కలలో కొచ్చింది. కలలను ఇప్పుడు నేనే స్వయంగా ఎనలైజు చేసుకోగల స్థితికి వచ్చితిని.

ఏప్రిల్ 4 :

అత్తయ్యగారింటి కెళ్ళినట్టూ, వరలక్ష్మి ఒక కత్తితో బ్రెడ్డునుకోసి, దానికి జామ్ పూసి నవ్వుతూ నాకు ఇచ్చినట్టూ కల వచ్చింది. దానికి భాస్కర్ రావు చేసిన వ్యాఖ్యానం చూస్తే కడుపు చెక్కలయ్యేట్టు నవ్వొచ్చింది. ముందు, కలని కాయితం మీద రాశాడు. దాంట్లో బ్రెడ్డు, కత్తి, జామ్, ముక్కలు ముక్కలుగా కోయుట అనే పదాలకింద



అండర్లైన్ చేశాడు. తరవాత ఈ క్రింది విధంగా ఈక్వేషను వేశాడు.

బ్రెడ్డు = రాంబాబు జీవితం.

కత్తి = వరలక్ష్మి.

కత్తి + జామ్ = తేనెపూసిన కత్తి = వరలక్ష్మి ము. ము. కోయుట = జీవితమును ఛిన్నాభిన్నము చేయుట.

మొత్తం కల = రాంబాబు సంసారం.

సారాంశం : వైఫ్ ఈజ్ ఎ నైఫ్ టు కట్ ది లైఫ్.

తాత్పర్యం : తేనెపూసిన కత్తివంటి వరలక్ష్మిని చూసి మోసపోయి రాంబాబు బ్రెడ్డువంటి జీవితమును లేదా హృదయమును ఆమెకు అర్పించగా ఆమె దానిని ముక్కలు ముక్కలుగా ఛిన్నాభిన్నము చేసినది. పూర్వం ఒకసారి రాంబాబు 'వైఫ్ ఈజ్ ఎనైఫ్ టు కట్ ది లైఫ్' (భార్య అనగా జీవితమును కోయు కత్తి) అని డైరీలో రాసుకొన్నాడు. అతని మనస్సులో ఇప్పటికీ అణిగివున్న ఆ భావమే ఈ కలగా ఆకృతించినది.

భాస్కర్రావుని చూస్తే జాలేస్తోంది. అతనికి కొంచెం పిచ్చెక్కిందని నాకు అనుమానంగావుంది. ముక్కుపచ్చలారని ఈ యువకునికి ఈ గతిపట్టుట చాలా విషాదకరం. రోజూ అద్దమైన వ్యక్తికీ సైకో ఎనాలసిస్సు చెస్తున్నాడు. ఇంకా థాట్ రీడింగ్, టెలిపతీ కూడా ప్రాక్టీసు చేస్తున్నాడు. ●●●


జ్యోతి రజతోత్సవ ప్రత్యేక సంచిక సందర్భంగా
శుభాకాంక్షలు!

# ఆధ్యాత్మిక ప్రచురణలు

1. శ్రీ శివాంజనేయ సంవాదము — రు. 60-00
వ్యాఖ్యాత: వఝ్ఝల నారాయణ శాస్త్రులు
2. సౌందర్యలహరి (శ్రీ శంకర భగవత్పాదుల విరచితము) — రు. 50-00
వ్యాఖ్యాత: చదలువాడ జయరామ శాస్త్రిగారు
3. సుందరకాండము (వాల్మీకి విరచితము)
వ్యాఖ్యాత: శ్రీమాన్ తెన్నతం రంగాచార్యులుగారు — రు. 45-00
4. సుందరకాండము (వచనము)
శ్రీ దేవరాజ సుధీమణి విరచిత పీఠికతో — రు. 30-00
5. మానసభారతము (సంక్షిప్తము) — రు. 15-00
6. శ్రీ లలితా స్తోత్రరత్నాకరము (శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరశర్మగారి విపుల పీఠికతో) — రు. 15-00
7. వేంకటాద్రిస్వామి కీర్తనలు — రు. 5-00

## సాహిత్యగ్రంథములు - స్తోత్రములు:-

1. శ్రీ లక్ష్మీనృసింహ స్తోత్ర కదంబమ్ — రు. 3-00
2. శ్రీ దుర్గా సహస్ర నామ స్తోత్రమ్ — రు. 3-00
3. సౌందర్యలహరి (పారాయణము) — రు. 4-00
4. శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రము — రు. 6-00
5. శ్రీ లక్ష్మీ సహస్ర నామ స్తోత్రమ్ — రు. 3-50

## శ్రీ శిష్టాలక్ష్మీకాంతశాస్త్రివారి రచనలు:

1. తిరుపతి కవుల సాహిత్య సమీక్షలు — రు. 36-00
(డాక్టర్ శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి విపుల పీఠికతో)
2. తంజావూరు తెలుగు కవులు — రు. 36-00
(డాక్టర్ శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారి విపుల పీఠికతో)

## ఇతరములు:

1. నీలా సుందరీ పరిణయము — రు. 5-00
2. కలలు - వాటి ఫలితాలు — రు. 12-00

-: ప్రతులకు :-


# శ్రీ అరుణా బుక్ హౌస్

103, నారాయణ మొదలివీధి
మద్రాసు - 600 079

శిష్టాపురపు జగన్నాథ రావు

సాయంత్రం ఐదుగంటల సమీపం. సెక్రటేరియట్ నుంచి క్రమక్రమంగా అందరూ యిళ్ళకు బయల్దేరుతూ లిఫ్టులకోసం తొందర పడుతున్నారు.





కొంతమంది టేబుల్స్ సర్దుతున్నారు. కొంతమంది యింకా ఆలస్యం చేస్తున్న స్నేహితుల్ని త్వరగా బయల్దేరమని హెచ్చరిస్తున్నారు. పని ముగియని ఆఫీసర్లూ వాళ్లూ గుమాస్తాలవేపు యీర్ష్యగా చూస్తూ ఫైళ్ళు తెరుస్తున్నారు.

ఒక యువకుడు మట్టుకు ఇవేమీ చెయ్యటం లేదు.

పన్నెండవ అంతస్తు మెట్లమీద అలసిపోయినట్లు కొంచం సేపాగి, మళ్ళీ మీదకు వెళ్ళడానికి మెట్లెక్కడం ప్రారంభించాడు భారంగా. క్రమంగా అతను పధ్నాలుగో అంతస్తుకూడా ఎక్కి మీదకువెళ్ళిపోయాడు.

కొంచెం మాసిపోయిన రంగు పంట్లాం - చిరిగిన తెల్ల బుష్‌షర్టు-కొద్దిగా అరిగిన అకు చెప్పులూ, మెట్లెక్కిన అలసటతోటీ, కలకత్తా వేసవి కలిగించే చిరాకుతోనూ, చెరిగిపోయిన క్రాపుతోనూ అతను జీవితంమీద చాలా విరక్తి కలిగినవాడిలా కనుపిస్తున్నాడు.

భవనంమీదకు రాగానే ఒక గొప్పకార్యం సాధించినట్లు నిటారుగా నిలబడి చుట్టూ చూసేడు.

సుమారు కలకత్తాఅంతా తన పాదాల కింద కనుపిస్తోంది.

నెమ్మదిగా తూర్పు వేపు అంచుదాకా నడిచి అక్కడున్న రెయిలింగ్ పట్టుకుని నిలబడ్డాడు.

రెండో, మూడో నిమిషాలు అలాగే నిలబడ్డాడు.

ఏదో చప్పుడైనట్లనిపించి వెనక్కి తిరిగాడతను.

అతనికి ఆరూ, ఏడూ అడుగుల వెనుక ఆమె నిలబడివుంది.

క్షణమాత్రం అతను గాభరాపడ్డాడు.

ఆమెకి పాతికేళ్ళకన్నాఉండవు. చక్కటి రూపం.

ఆమె అతనివేపే తేరిపార చూస్తూంది.

అతను కళ్ళు మళ్ళించుకునేసరికి రెండు నిమిషాలు గడిచిపోయాయి. మళ్ళీ ఇటు తిరిగి క్రింద బొమ్మల్లా కనుపిస్తున్న కార్లనీ, మనుషుల్నీ చూడటం సాగించేడతను.

"అక్కణ్ణించి గెంతుదామని చూస్తున్నారా ?" ఆమె కంఠస్వరంకూడా రూపుకి తగినట్లుగానేవుంది— తియ్యగా.

కొద్దిక్షణాల అనంతరంఅతను నెమ్మదిగా వెనక్కి తిరిగి "అవును...కొంచెం సేపట్లో ఆ పనే చేస్తాను. మీరు ఒక్క అడుగు ముందుకు వేశారా, ఆ పన్ని ఈ క్షణంలోనే చేస్తాను" అన్నాడు.

అతని చేతులు రెయిలింగ్‌మీద బిగుసుకున్నాయి.

"తప్పకుండా మీ యిష్టం వచ్చినట్లే చేయండి. కాని—ఒక్కమాట మట్టుకు చెప్పదల్చుకున్నాను" ఒక్కసారి ఆగి మళ్ళీ అన్నదామె—

"ఈ సెక్రటేరియట్ బిల్డింగ్ ఆత్మహత్యలకి ఎంత మంచిదని పేరుపడినా, మీరున్నవేపు గెంతితే ఏమీ లాభంలేదు. కావాలంటే కిందకి చూడండి. దిగువ అంతస్తులో బాల్కనీ ప్రొజెక్షన్ వుంది". అతను రెయిలింగ్ గట్టిగా పట్టుకుని కొంచెం ముందుకు వొంగిచూసి తనలో అనుకున్నాడు 'ఆమె చెప్పింది నిజమే!'

మళ్ళీ వెనక్కి వచ్చేసరికతనికి ఇంకొంచెం చెమటపట్టింది.

"ఉత్తరంవేపు వెళ్తే ఏ సందేహమూ లేకుండా ఆత్మహత్య చేసుకోవచ్చు. మీరున్న దగ్గర నుంచే ఉరకాలంటే ఎవరైనా మిమ్మల్ని గట్టిగా నెట్టాలి. నేనే ఆ సహాయం చేద్దునుగానీ—ఆ ప్రమాదం జరిగినప్పటినుంచీ నాకు ఈ తూర్పువేపు చాలా భయం పుట్టుకొస్తూంది" అన్నదామె వున్నచోటే నిలబడి.

అతను మళ్ళీ వెనక్కితిరిగి ఆమె ముఖంలోకి చూసేడు.

ఆమె చాలా సీరియస్‌గా కనిపించింది.

"ఏ ప్రమాదం ?" కొంచెం కుతూహలం చూపుతూ ప్రశ్నించేడతను.

"క్రిందటి మార్చిలో-నేనూ సరిగ్గా మీరు నిలబడ్డ దగ్గరనుంచే ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించాను. ఓ పావుగంట ఆలోచించి మరీ ఉరికాను. కాని ఏం లాభం? ఆ క్రింద బాల్కనీలో దబ్బునపడ్డాను. అక్కడ నిద్రపోతున్న దర్వాను తన నిద్రను పాడుచేసినందుకు దెబ్బలాడేడు. ఒంటికి బాగా దెబ్బలు తగిలాయి. ఎముకలు విరగలేదనుకోండి. కానీ ఆపుకోలేనంత ఏడుపొచ్చేసింది.